




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 27, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




# "ఇజ్రాయిలీల కళ్లు చెమ్మగిల్లాయి"

## "హిందుత్వం-జియోనిజం".. మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై ముస్లిం దేశాల మీడియా అక్కసు..

- మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై ప్రపంచం ఆసక్తి..
- మోడీ విజిట్‌పై ముస్లిం దేశాల మీడియా అక్కసు..
- హిందుత్వ-జియోనిజం కలిశాయని విమర్శలు..

భారత ప్రధాని నరేంద్రమోడీ ఇజ్రాయిల్ పర్యటన ప్రపంచదేశాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్, అరబ్ దేశాలలో ఈ పర్యటన పట్ల చాలా ఆసక్తి నెలకొంది. ఇజ్రాయిల్ ప్రధాని మోడీని ఘనంగా స్వాగతించింది. ఇజ్రాయెల్ పార్లమెంట్, నెస్సెట్‌ను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఇలా ఒక భారత ప్రధాని ఆ దేశ పార్లమెంట్‌లో మాట్లాడటం ఇదే మొదటిసారి. ప్రధాని మోడీకి "మెడల్ ఆఫ్ దిన నెస్సెట్"ను ఇజ్రాయిల్ బహూకరించింది. రెండు దేశాలు కూడా తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాయి. అక్టోబర్

- మిగతా 2వ పేజీలో

# పబ్లిక్ స్కూళ్లతో విద్యకు కొత్త బలం

- ప్రతి నియోజకవర్గంలో టీపీఎస్ ఏర్పాటు ప్రతిపాదన
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు సమగ్ర విద్యా నమూనా
- 12వ తరగతిలో మాత్రమే బోర్డు పరీక్షల సూచన
- నర్సరీ నుంచే ఇంగ్లిష్ మాధ్యమం అమలు సిఫారసు




హైదరాబాద్: రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నియోజకవర్గంలో అన్ని వసతులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్)ను స్థాపించాలని రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు సుమారు 1,500 మంది విద్యార్థులకు సరిపడే విధంగా సమగ్ర విద్యా కేంద్రాలుగా ఈ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నివేదికలో పేర్కొంది. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా బస్సుల వ్యవస్థ

(మిగతా 2వ పేజీలో)

మిగతా 2లో




## కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

- ప్రాజెక్టులపై కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యలు వాస్తవ దూరమన్న పొంగులేటి
- లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శ
- రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వ్యాఖ్య

2లో

## ఒక్కటైన టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న



- తమ పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న రష్మిక
- విజయ్‌ను 'నా భర్త'గా పరిచయం చేస్తూ భావోద్వేగ పోస్ట్
- ఏళ్లుగా సాగుతున్న ప్రేమ ప్రచారానికి శుభం కార్డు
- విజయ్ వల్లే తాను కలలుగన్న మహిళగా మారానన్న నటి

# ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు

- పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి
- ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో చంద్రబాబు ప్రసంగం



పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

మిగతా 2లో



ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం..

## సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాశ్ రెడ్డి

- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇవాళ లొంగిపోయిన అవినాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల స్కాంలో ఈయన ఏ7 నిందితుడు
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తు


2లో

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్

- వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్
- 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ
- పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క,





## దక్షిణాదిపై జనసేన గురి

- 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి
- మూడో విడత సభ్యత్వ నమోదుకు జనసేన శ్రీకారం
- ఏపీ, టీజీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఉద్యమి, సాధక్, ప్రదాత పేర్లతో మూడు వర్గాలుగా సభ్యత్వాలు

# ప్రకృతి రక్షించుకుందాం వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.!

**ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ పిలుపు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు.గురువారం ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు, రచయితలు, అంబేద్కర్ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈరోజు రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు, భూమి, పకృతి , సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ

**పిల్లల ఆకలి తీర్చడమే సంతృప్తికి మార్గం ఇదే-- కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు ఆకలి తీర్చడమే నాకు సంతృప్తి అన్నారు. ప్రతి మనిషికి జీవితంలో సంతృప్తి అవసరం దీనికి సేవే సరైన మార్గం అన్నారు. 11 సంవత్సరాల క్రితం స్నేహితులందరం కలిసి సేవ కార్యక్రమాలు చేయాలని ఇందులో భాగంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రెటరి మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సునీల్ దారాడే, సిద్ధార్థ, శేఖర్ రెడ్డి తదితరులు ఈ ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు



# బడంగ్‌పేట్‌లో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహ జ్వాలలు

**- కాలనీ వాసుల బైఠాయింపు -- డీసీ జోక్యంతో పరిష్కారానికి హామీ**





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 :స్థానిక సమస్యల పరిష్కారం కోసం సర్కిల్ కార్యాలయానికి వచ్చిన కాలనీ వాసులను బడంగ్‌పేట్ సర్కిల్ అధికారి నిర్లక్ష్యంగా, అవమానకరంగా వ్యవహరించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారంబడం గ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలు కాలనీల ప్రజలు సర్కిల్ కార్యాలయంలో ఎ ఎం సి శ్రీధర్ రెడ్డిని కలిసి డ్రైనేజ్, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు తదితర సమస్యలను వినిపించారు. అయితే ప్రజల బాధలను పట్టించుకోకుండా "మేము పనిచేయం... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు కాలనీ వాసులు ఆరోపించారు.అధికారుల ఈ బాధ్యతారాహిత్య వైఖరిపై ఆగ్రహించిన ప్రజలు వెంటనే డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రజలను అవమానించే అధికారుల మొండి ధోరణి నశించాలి అంటూ నినాదాలు చేశారు.ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించిన బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సరస్వతి కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డీసీ సరస్వతి నిరసన స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డీసీ హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు తమ నిరసనను విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, జగన్, సైదులు, సందీప్, ఆంజనేయులు, సురేందర్ రెడ్డి, మురళీకృష్ణ,రాహుల్, తీగల మహేందర్ రెడ్డి, రమణ గుప్తా, బాపనయ్య, కిరణ్ రాజ్, క్యారాగారి అరవింద్, ప్రవీణ్ గౌడ్, మహేం దర్ యాదవ్, శ్రీనివాస్ గుప్తా, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి డివిజన్లకు స్పెషల్ ప్యాకేజీ

**- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు - భూ సమస్యలను భట్టి కి వివరించిన కే ఎల్ ఆర్**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 :

జిహెచ్ఎంసి లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారు. గురువారంతన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి ఆహ్వానం పలికేందుకు నార్సింగి లోని కె ఎల్ ఆర్ నివాసానికి ఉపముఖ్యమంత్రి భట్టి వచ్చారు ఈ సందర్భంగా విలీన పురపాలకల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకంగా వివరించారు. ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.డ్రైనేజీ, నాలాలు, రోడ్లు,

విద్యుత్, వాటర్, భూ సమస్యలను డివిజన్ల వారీగా ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు హైదరాబాద్ లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చేలా విక్రమార్క ని లక్ష్మారెడ్డి ఒప్పించారు.ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున స్పెషల్ ఫండ్స్, కోట్ల రూపాయల నిధులు, ఆరు గ్యారెంటీల అమలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇంటింటికి ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సీఎం ఆర్ ఎఫ్ , రూ.500 గ్యాస్ సిలిండర్ సహా అన్నదాతలకు అనేక సంక్షేమ పథకాలు ప్రజాపాలనలో అమలు చేస్తున్నామని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో ధరణితో సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కె ఎల్ ఆర్ కోరారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ



ప్రత్యేక ప్రతినిధి గట్టుప్పల్ ఫిబ్రవరి 26( వార్త మిర్రర్ ) మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో నామాపురం గ్రామం నుండి 15 మంది వైద్య పరీక్షలకు వెళ్ళినారు వారికి కంటి వైద్య పరీక్షల అనంతరం అందరికీ కంటి అద్దాలను ఈరోజు నామాపురం గ్రామంలో పంపిణీ బీమనపల్లి రామయ్య సర్పంచ్ అధ్యక్షతన మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సురిగి యాదయ్య మాజీ ఉపసర్పంచ్, జాజుల యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు , బొడ్డు జగన్ వైస్ చైర్మన్,చెనగోని యాదయ్య మాజీ వైస్ చైర్మన్ దేవాలయకమిటీ, సురిగి వెంకటేష్, నందగిరి కృష్ణయ్య, రావుల చిన్న మారయ్య, భీమనపల్లీ యాదయ్య, సొల్లేటి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికృతజ్ఞతలు తెలియజేశారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా అనురాగ్ జయంతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఇక్కడ ఇప్పటివరకు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన హన్మంత రావు దేవదాయ శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.



# ఇటిక్యాల ప్రజల నిరీక్షణకు తెర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని? ఇటిక్యాల గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గత ఏడాది కాలంగా ఇటిక్యాల గ్రామానికి కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిచిపోగా మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్, సామల్ల లావణ్య వేణు, ప్రస్తుత సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ప్రయాణ ఇబ్బందులను గురించి కోరుట్ల డిపో మేనేజర్ దృష్టిలో తీసుకొని వెళ్లి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా గురువారం నుండి బస్సు సర్వీస్ సేవలు పునరుద్ధరించారు. నాయకులు చేసిన కృషి వల్ల డిపో మేనేజర్ తీసుకున్న నిర్ణయంతో ఇటిక్యాల గ్రామానికి బస్సు రాకపోకలు తిరిగి ప్రారంభం కావడం వల్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ నూతన సర్వీసు వల్ల విద్యార్థులకు, చిరు వ్యాపారులకు, సామాన్య ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని గ్రామస్తులు తెలిపారు.



## తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు గంధం సమ్మయ్య గౌడ్ 9 వ నెల మాసికం లో సమ్మయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కౌన్సిలర్లు

ఎల్బీనగర్ 26 ఫిబ్రవరి తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజానాయకుడు గంధం సమ్మయ్య గౌడ్ 9 వ నెల మాసికం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కౌన్సిలర్లు సూద మల్ల రమేష్ , పాలకుర్తి శ్రీనివాస్ లు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి గంధం సమ్మయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమ్మయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గంధం శ్రీనివాస్ రాజు, అనిల్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శాంతి కుమార్, లక్ష్మీ లు 9వ నెల మాసికం కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# బస్సుని ఢీకొన్న ద్విచక్ర వాహనం వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఇప్ప దగ్గర రాయికల్ నుండి భూపతిపూర్ ఎక్స్ రోడ్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ స్కూలు వాహనానికి భూపతిపూర్ ఎక్స్ రోడ్ నుండి రాయికల్ వైపు వస్తున్న రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ వాహనం ఢీకొని బుల్లెట్ బండి వాహన చోదకుడైన గుండంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి మధు(35) ఘటనా స్థలంలోనే మరణించాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ వారు ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదానికి సంబంధించిన విషయాలు దర్యాప్తు చేసిన తర్వాత వెల్లడిస్తామని తెలిపారు.

## ఈ హెచ్ ఎస్ పథకం సి పి ఎస్ ఉద్యోగులకు ఎంత మాత్రం ప్రయోజనకారి కాదు

**సి పి ఎస్ నాయకుడు మీసాల మల్లికార్జున్**




అచ్చంపేట ఫిబ్రవరి 26 వార్త మిర్రర్:: ఈ హెచ్ ఎస్ పథకం గురించి సి పి ఎస్ ఉద్యోగులు ఒకసారి ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే ఉద్యోగి జీతంలో కొంత భాగము మరియు ప్రభుత్వ వాటాను కలిపి మనకు ఈ ఈ హెచ్ ఎస్ పథకం అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది అయితే సీనియర్ ఉద్యోగులకు రిటైర్ అయిన తర్వాత కూడా వారికి పెన్షన్ వస్తుంది పెన్షన్ నుంచి వాటాను కట్ చేసి మరియు ప్రభుత్వ వాటా కలిపి కొనసాగుతుంది ఒకే అంత బాగానే వుంది ఇక్కడ ముఖ్యంగా ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే సిపిఎస్ ఉద్యోగుల గురించి వారికి ఉద్యోగం తర్వాత పెన్షన్ ఉండదు వారి జీవితంలో నుంచి వాటా ఆగిపోతుంది అలాగే ప్రభుత్వ వాటా కూడా ఆపేస్తుంది ఇప్పటికే సిపిఎస్ ఉద్యోగులు రిటైర్ అయిన వారు ఉన్నారు మరి ఇప్పుడు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా త్వరలో రిటైర్ అవుతారు కదా మరి వారికి తర్వాత ఈ పథకము ఏ విధంగా అమలు అవుతుంది సిపిఎస్ ఉద్యోగులు ఉద్యోగం లో కొనసాగిన అన్ని సంవత్సరాలు నెలలు వారి యొక్క వాటాను ప్రభుత్వానికి ఈ పథకం కి ఇచ్చి తర్వాత ఆ పథకము ఉపయోగపడకపోతే ఎన్ని సంవత్సరాలు కట్టిన డబ్బు వృధా అయినట్లే కావున తర్వాత కూడా ఈ పథకము అమలు అవుతుందా లేదా అనేటువంటి పూర్తి వివరాలను ప్రభుత్వం ఇచ్చిన తర్వాతనే అమలు చేస్తే బాగుంటుంది అని ఉద్యోగుల అభిప్రాయము ఇక్కడ ప్రభుత్వము ఉద్యోగులకు ఈ పథకం అమలుకు ఆప్షన్ ఇస్తే బాగుంటుంది ఇష్టమైనవారు ఈ పథకంలో చేరుతారు లేనిచో ప్రభుత్వ వాటాను ఉద్యోగులకు ఇస్తే వారు ఇష్టమైనటువంటి ఆరోగ్య పథకంలో చేరుతారు హెల్త్ కార్డు అనేది సర్వీస్ లో ఉన్నప్పటి కంటే సర్వీస్ తర్వాతనే చాలా ఉపయోగకరంగా ఉంటుంది సర్వీస్ లో ఉన్నాను హెల్త్ కార్డు అవసరం అంతగా ఉండదు తర్వాత అనుకోని రోగాల బారిన పడతారు కాబట్టి అప్పుడు అవసరం ఎక్కువ ఉంటుంది మరి హెల్త్ కార్డు వల్ల సిపిఎస్ ఉద్యోగులకు ఎటువంటి న్యాయం జరుగుతుందో సంఘాల వారు ఆలోచించాలి ఉపాధ్యాయ సంఘాలన్నీ జిపిఎఫ్ కలిగిన వారి సంక్షేమం కోసమే పాటు పడుతున్నాయని సిపిఎస్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు కాబట్టి ఇది అందరూ ఉద్యోగులు ఈ విషయం గురించి పూర్తిగా ఆలోచించాల్సిన విషయమని భావిస్తున్నాము. దయచేసి ఉపాధ్యాయ సంఘాలు సిపిఎస్ ఉద్యోగుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలని విన్నవిస్తున్నాము ఈ హెల్త్ కార్డు పథకం కంటే ప్రైవేట్ ఇన్సూరెన్స్ చేసుకోవడం సిపిఎస్ ఉద్యోగులకు చాలా మేలైన మార్గంగా భావిస్తున్నామని సి పి ఎస్ అచ్చంపేట నాయకుడు మీసాల మల్లికార్జున్ అన్నారూ.

# 10 నెలలుగా జీతాలు లేక పస్తులు ఉంటున్న 104 ఉద్యోగుల కుటుంబాలు

**-104 సేవలకు ప్రభుత్వం మంగళం**

**- జీతాలు అందక ఇబ్బంది పడుతున్న 104 సిబ్బంది కుటుంబాలు**



దేవరకొండ, ఫిబ్రవరి 26 వార్త మిర్రర్::నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 10 4 సేవలను అప్పటి ప్రభుత్వం పురుడు పోసింది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 104 వాహనాలు మరుగున పడిపోయాయి, అందులో పని చేస్తున్న ఉద్యోగులకు 10 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు, దాదాపు రెండు నెలల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతూ తమ సమస్యలను ప్రిన్సిపాల్ సెక్రెటరీ విన్నవంచుకున్న లాభం లేదని తెలంగాణ 104 రాష్ట్ర ఐఎన్టియుసి విభాగం అధ్యక్షులు ఎంఏ హాది తన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికీ పది నెలల నుండి జీతాలు లేక కుటుంబ పోషణ నోచుకోని విధంగా మరోపక్క పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితి వారికి ఎగ్జామ్స్ ఉన్న స్కూలు యజమాన్యం



ససేమిరా అంటున్నారు, ఫీజులు కట్టకుంటే పిల్లలను పరీక్షలు రాయనిస్తారో లేదో అని వనస్థాపంతో 104 ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు, ఇట్టి విషయమై ఎన్నోసార్లు అధికార చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్న గాని మా చేతిలో ఏమీ లేదు పైనుండి బడ్జెట్ రిలీజ్ అయితేనే ఇస్తామని అధికారులు చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 104 సిబ్బందిపై కనికరించి జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు,

# విద్యార్థులకు పరీక్షల సమయంలో ట్రాఫిక్ పోలీసులక చలాన్ల వేధింపులు

**ట్రాఫిక్ చలాన్ల వేధింపులతో విద్యార్థుల తల్లిదండ్రులలో తీవ్ర ఆందోళన**

**పరీక్ష కేంద్రం వద్ద తల్లిదండ్రుల వాహనాలు ఆపి చలాన్లు రాస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**ట్రాఫిక్ పోలీసులు అత్యుత్సాహం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టి ఆర్ పీ ఎల్ బి నగర్ నియోజకవర్గం ఇంచార్జి బొంగు వెంకటేశ్ గౌడ్**

ఎల్బీనగర్ 26 ఫిబ్రవరిఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ప్రారంభవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సెవాభావంతో తమ వంతు సహాయ సహకారం అందించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్ బి నగర్ నియోజకవర్గం ఇంచార్జి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రాలకు వెళ్ళేటప్పుడు విద్యార్థులు ఇతరుల వాహనాలను లిఫ్ట్ అడిగిన, ఏదైనా వస్తువు మర్చిన వాహనదారులు విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను ఐదు నిముషాలు ఆలస్యం అయినా అనుమతించాలని చెప్పిన నిబంధనలను అధికారులు పాటించాలని, నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.పరీక్ష కేంద్రాలకు తమ పిల్లలను దూర ప్రాంతశీ నుండి తీసుక వచ్చే విద్యార్థుల ప్రయాణశీ దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులు తల్లిదండ్రులకు సహకరించాలని కోరారు. కాని కొందరు ట్రాఫిక్ పోలీసులు తల్లిదండ్రులను పరీక్షకు పెల్లి సమయంలో వాహనాలను రోడ్లపై తనిఖీలు చేస్తూ ఆర్ సి, లైసెన్స్, హెల్మెట్ ఇన్సూరెన్స్ ఉన్నదా అని ట్రాఫిక్ పోలీసులు నడిరోడ్డు పైనే వాహనాలకు చాలాన్లు రాస్తు ఇబ్బందులకు గురించేస్తున్నారని తల్లిదండ్రులు తెలంగాణ రాజ్యాధికారం పార్టీ హెల్ప్ లైన్ కీ ఫోన్ చేస్తున్నారని వెంకటేష్ గౌడ్ గుర్తు చేశారు. పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లి ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఫోటోలు తీసి చలాన్లు ఇంటికి పంపిస్తున్నారని,మేము మా పిల్లలు పరీక్షలు ఎలా రాస్తున్నారో అని ఒక వైపు ఆలోచన చేస్తుంటే పరీక్ష కేంద్రం దగ్గర ఉన్న



బండ్ల వద్దకి వచ్చి చలాన్లు రాస్తున్నారని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ కి అర్హత లేకున్నా ఫోటోలు తీసి తమ అధికారుల మెప్పు కోసం ప్రభుత్వం ఖజానా పెంచడానికి ట్రాఫిక్ పోలీసులు చలాన్ల రూపంలో ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారని వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. ఇలాంటి పద్ధతి మంచిది కాదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా పోలీస్ అధికారులను హెచ్చరిస్తున్నామని ఆయన అన్నారు. పరీక్షలు అయిపోయే వరకు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయినట్లు తమ పార్టీ దృష్టికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని, పోలీసులకు సూచించారు.

# హైదరాబాద్‌లో ఘనంగా వెంకట అనుషా -- అనిరుధ్ సాయి వివాహ మహోత్సవం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26...హైదరాబాద్ నగరం ఒక అపూర్వమైన, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకుంది. వెంకట అనుషా మరియు అనిరుధ్ సాయి పవిత్ర వివాహ బంధంలో ఏకమవుతూ, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు మరియు ప్రముఖుల సమక్షంలో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు.వధువు తల్లిదండ్రులు దిలీప్ కొండిపర్తి, భారతి కొండిపర్తి తమ కనిష్ఠ కుమార్తె వివాహాన్ని అత్యంత ఆత్మీయతతో నిర్వహించి, విచ్చేసిన అతిథులను సాదరంగా ఆహ్వానించి నూతన దంపతులను ఆశీర్వదించమని కోరారు.వేద సంప్రదాయాల ప్రకారం, మేష లగ్నంలో ఉదయం 10.20 గంటలకు అత్యంత శుభమైన సుముహూర్తంలో వివాహం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. వధువు వెంకట అనుషా, తనుగుల వెంకట సంజీవ్ కుమార్, సత్య ప్రియ కుమారుడు చి.అనిరుధ్ సాయితో వేద మంత్రోచ్చారణల మధ్య, హోమాగ్ని సాక్షిగా, పెద్దల ఆశీస్సులతో వైవాహిక జీవనంలోకి అడుగుపెట్టారు.ఈ వివాహ మహోత్సవం డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ లో అద్భుతంగా అలంకరించబడిన వాతావరణంలో జరిగింది. సంప్రదాయ శైలిలోని అలంకరణలు, సాంస్కృతిక వైభవం, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలతో వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకకు సిలికాన్ ఆంధ్రా ప్రతినిధులు, ముఖ్య అతిథులు,పలువురు ప్రముఖులు హాజరై, ఈ శుభకార్యానికి మరింత గౌరవం, ప్రతిష్టను చేకూర్చారు.వివాహ వేడుకలో తనుగుల కుటుంబ సభ్యుల చురుకైన, సంతోషభరితమైన పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శుభ సందర్భంలో డా. వెంకట రామారావు తనుగుల (రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ) వారి కుటుంబ సభ్యులు డా. టి.ఆర్.కే. రావు (డైరెక్టర్ జనరల్, మైనింగ్, నాగ్‌పూర్) వారి కుటుంబంతో పాటు డా. కరణ్, టీకేఆర్ .ప్రణవ్, ప్రహ్లాద్ రావు, విలాస్ రావు, శరత్ కుమార్, తనుగుల సారివిక్, తనుగుల శ్రీవాత్సవ్, శ్రీమాన్ ఉద్భవ్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు. వారి సాన్నిధ్యం



వివాహ వేడుకకు మరింత ఆత్మీయతను, ప్రాముఖ్యతను అందించింది.కొండిపర్తి, విస్సా మరియు తనుగుల కుటుంబాలకు చెందిన సోదరులు, సోదరీమణులు, బంధువులు, మిత్రులు అందరూ ఒకే వేదికపై ఐక్యతతో, ఆనందంతో కలుసుకుని ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. అతిథులు పరస్పరం శుభాకాంక్షలు, నవ్వులు, ఆత్మీయ సంభాషణలతో వేడుకను మరపురాని అనుభూతిగా మలిచారు. సంప్రదాయ వంటకాలతో కూడిన ఆతిథ్యంతో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో వెంకట అనుషా -- అనిరుధ్ సాయి వివాహం, పెద్దల ఆశీస్సులతో, కుటుంబ సహకారంతో, శ్రేయోభిలాషుల ఆనందోత్సాహాలతో ప్రారంభమైన ఒక నూతన జీవన ప్రయాణానికి శుభారంభంగా నిలిచింది.

# ‘అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2వ దశ’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26:

నగర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2వ దశ”లో భాగంగా గురువారం బాగ్ లింగంపల్లిలోని డా. బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (టీటీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జి. లక్ష్మణ్, ఏసీపీ (ట్రాఫిక్ అడ్మిన్) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల కలిగే ప్రమాదాలపై ఆయన వివరించారు. జీబ్రా లైన్స్ వినియోగం, సురక్షిత ఫాలోయింగ్ దూరం పాటించడం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని, ముందున్న వాహనాన్ని మాత్రమే కాకుండా రోడ్డుపై మొత్తం పరిస్థితిని గమనిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.టీటీఐ బేగంపేట ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు




నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా లైన్స్ వినియోగం, ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌పై నడవడం, బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలను వివరించారు. ట్రాఫిక్ సైన్‌బోర్డులు, ప్లకార్డుల ద్వారా మన భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శేఖర్ మట్టా, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. స్వప్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. బి. శ్రీధర్, ఎన్. కుమార స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు టీటీఐ బేగంపేట సిబ్బంది సాయికుమార్, కృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...

మాదాపూర్ వార్త మిర్రర్ : నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ కార్పొరేట్ కార్యాలయంలో డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో మాధాపూర్ ట్రాఫిక్ పీఎస్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఐ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ రాఘవేందర్ మరియు సిబ్బంది పాల్గొని వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్--హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించ వచ్చని పోలీసులు పేర్కొన్నారు.



# వి ఎస్ ఎస్ చేర్మెన్ గా ఆకులు శేఖర్ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామపంచాయతీ ఆవరణలో ఉమ్మడి గ్రామాల సర్పంచులు ఆకులు మల్లేశం, లావుడ్యా జోతి సంతోష్, కుర్ర మల్లవ్వ ఆధ్వర్యంలో వి ఎస్ ఎస్ చేర్మెన్ గా ఆకులు శేఖర్ వైస్ చెర్మెన్. గా మాలవత్ మోహన్. డైరెక్టర్లుగా దుంపేట మహేష్, పాలకుర్తి మహేష్, కొత్తకొండ లత, గంగాధర్, కొండవేణి సంజన మధు, ఆకుతోట గంగారాం, ఇమ్మనేని ప్రశాంత్ రావు, బద్ది కిరణ్, నందగిరి పద్మ, నునవత్ మురళి, మూడ వినోద్, బాణావత్ స్వప్న, లావుడ్యా బక్కవ్వ, కుర్ర బీమయ్య అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లు మరుపాక నారాయణ, మాలవత్ గణేష్, వార్డు మెంబర్స్ చిట్యాల గంగాధర్, పాలేపు సురేష్, కొండవేణి హేమ శ్రీ, గంగాధర్, రాజోల్ల లహరి మహిపాల్, గాండ్ల లతికా అంజిత్, నూటికట్ల వెంకటి చుక్క, పెద్దులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్ కుమార్, బిట్ ఆఫిసార్ రమణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుమల్ నాయక్, గ్రామ ప్రజలు మహేష్, శ్రీను, శేఖర్, సుధాకర్, నందు, శ్రవణ్, మహేష్, గణపతి, రమేష్, శెంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన్న..సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఆదర్శ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవ సందర్భంగా సుదర్శన హోమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరై శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజ నేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉండాలని అందులో ముఖ్యంగా 58 ప్రశాంతి హిల్స్ డివిజన్ వాసులు సుఖసంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకొన్నారు ఈ కార్యక్రమం లో కాలని అసోసియేషన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల సంక్షేమానికి రాజీలేని కృషి :బండారి

కాప్రా, వార్త మిర్రర్,ఫిబ్రవరి 26:జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా రాజీలేని కృషిని కొనసాగిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు సాగిస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులు గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయులు, బుడంపల్లి నిరంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు పటేల్ నరసింహులు యాదవ్, మాజీ కోశాధికారి యాటరాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అధైర్య పడవద్దు రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండల రామాజీ పెట్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు అని, అకాల వర్షాలకు 650 ఎకరాలలో పంట నష్టం జరిగిన వెంటనే జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారుల తో రైతులతో మాట్లాడడం జరిగింది అని, పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగిందని, ముఖ్యమంత్రి తో మాట్లాడడం జరిగిందని, రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, వ్యవసాయ యంత్రాల పంపిణీ లో పంట నష్టపోయిన రైతులకు ప్రాధాన్యం కల్పిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడం జరిగిందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఆకాల వర్షాలకు దెబ్బతినడం చాలా బాధాకరం అన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే పంట నష్ట రిపోర్ట్ పంపడం జరిగింది అని, ప్రభుత్వం పంట నష్ట పరిహార చర్యలు చేపడుతుంది అని ధైర్యంగా ఉండాలని రైతులను కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పంట నష్ట పోయిన రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. త్వరలో రైతు భరోసా కూడా ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఈ ప్రభుత్వం వచ్చాక 33వేల కోట్ల అసలు వడ్డీ రూపంలో చెల్లించింది అని గుర్తు చేశారు.ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. అందరికీ అండగా ఉంటా అన్నారు. కౌలు రైతులు, రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, మండల నాయకులు కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, సురేందర్ నాయక్, ఉప సర్పంచ్ సుధీర్, వార్డు సభ్యులు నారాయణ, భరత్ రెడ్డి, విజయ్, నర్సా రెడ్డి, నాయకులు బేతి మోహన్ రెడ్డి, భీతి మల్లారెడ్డి,ఏఓ ముక్తేశ్వర్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.